




# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 25 సెప్టెంబర్ 2025


## శ్రీ విద్యాధరి క్షేత్ర

# మహాత్యం అద్భుతం

- పర్వదినాల్లో దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం
- కంచి స్వామి ఆశీస్సులు, కంచి పీఠం ఆధ్వర్యంలో చక్కటి నిర్వహణ
- వేద మంత్రాలు మధ్య శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు
- తెలంగాణ రాష్ట్రానికి వర్గల్ క్షేత్రం ఆశీర్వాదం
- అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులతో చక్కటి విద్యావంతులు కావాలి
- జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**
వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర మహత్యం గొప్పదని, ఈ పర్వదినాల్లో అమ్మవారిని దర్శించుకోవాలనే సంకల్పం నెరవేరిందని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ విద్యాధరి ఆలయాన్ని దర్శించుకుని ఆమె శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో పేద పండితులు కవితను శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం కాగా, కంచి స్వామి ఆశీస్సులు కంచి పీఠం ఆధ్వర్యంలో చక్కటి నిర్వహణ ఉన్నట్లు

మిగతా 2 లో..

### ఇటికేపల్లి బ్రిడ్జి పూర్తయ్యేదెన్నడు ప్రయాణం

## సాఫీగా జరిగేది ఎప్పుడు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని నాగ్వార్ -ఇటికేపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తికాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ వాగు పొంగుతుండటంతో ఇటికేపల్లి, ఖాన్ జమాల్ పూర్, మాటూర్ ప్రజల రాకపోకలు నిలిచిపోయే

మిగతా 2 లో..

### పోలీస్ కళా బృందం వారిసే నిర్వహించిన

## కనువిప్పు కార్యక్రమం



**దుబ్బాక మేజర్ న్యూస్:**
పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం మంగళవారం రాత్రి పోలీస్ కళాబృందం కనువిప్పుకార్యక్రమం మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో"''' నిర్వహించడం జరిగింది.

మిగతా 2 లో..

## పరిశ్రమ యాజమాన్యం

# నిర్లక్ష్యంతోనే ప్రమాదం



**అరెనే లైఫ్ సైన్స్ పరిశ్రమలో కెమికల్ పడి తీవ్రంగా గాయపడ్డ కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలి.**

**సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్.**

**బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించిన సిఐటీయు నాయకులు.**

**సదాశివపేట మేజర్ న్యూస్....**
సదాశివపేట మండలం సిద్ధాపూర్ లో గల అరెనే లైఫ్ సైన్స్ పరిశ్రమలో కెమికల్ లీకై నలుగురు కార్మికులు



మిగతా 2 లో..

## పరిశ్రమ యాజమాన్యం

# నిర్లక్ష్యంతోనే ప్రమాదం





(మొదటి పేజీ తరువాయి..)

తీవ్రంగా గాయపడి సంగారెడ్డిలోని బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.. ఈ ఘటన తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయవాది సుభాష్ సిఐటియు నాయకులు వంశీ బాలాజీ హాస్పిటల్ లో కార్మికులను పరామర్శించారు.. డాక్టర్ శ్రీధర్ గాయపడిన కార్మికులను చూసి వారి పరిస్థితిని బట్టి హైదరాబాద్ తరలించాలని సూచించారు..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ గాయపడిన కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.. యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగి కార్మికులు తీవ్ర గాయాల పాలైనారని అన్నారు.. గాయపడ్డ కార్మికులు శివారెడ్డి శ్రీనివాస్ దివాకర్ సింహాచలం వీరిలో ముగ్గురికి ముఖము చేతులు కాళ్ళు శరీర భాగాలు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికులను కార్పొరేట్ హాస్పిటల్ తరలించాలని, ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు లేనిపక్షంలో పరిశ్రమ ఆందోళన చేపడతామని హెచ్చరించారు..

## శ్రీ విద్యాధరి క్షేత్ర మహాత్యం అద్భుతం

(మొదటి పేజీ తరువాయి..)

స్పష్టం చేశారు. అంతేకాకుండా వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా పేద పండితులు పూజాది కార్యక్రమాలు కార్యక్రమాలు చేయడం సంతృప్తి కలిగించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వర్గల్ క్షేత్రం ఆశీర్వాదం కాగా, దేశంలోనే ఉన్నత పుణ్యక్షేత్రంగా ఎదగాలని ఆమె అన్నారు. అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులతో ఆలయాన్ని దర్శించిన చిన్నారులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కాగా మొదటగా ఆమెను క్షేత్ర నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. లీగల్ సెల్ నేత, జాగృతి రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ తదితరులు ఆమె వెంట ఉన్నారు.

## ఇటికేపల్లి బ్రిడ్జి పూర్తయ్యేదెన్నడు ప్రయాణం సాఫీగా జరిగేది ఎప్పుడు

(మొదటి పేజీ తరువాయి..)



పరిస్థితి ఉంది. ఏండ్లకు ఏండ్లు గడుస్తున్నా ఈ బ్రిడ్జి ఇటికేపల్లిలోకి వస్తున్న వారికి ఉత్సవ విగ్రహాంల కనిపిస్తోందే తప్ప పనులు ముందుకుపడటం లేదు. ఇటీవలే కుస్నూర్ వాగులో పడి ఇప్పటికే ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఓ వైపు కుస్నూర్ వాగు మరో వైపు ఇటికేపల్లి వాగు పొంగితే ఇటికేపల్లి, ఖాన్ జమాల్ పూర్, నాగ్వార్, కుస్నూర్ గ్రామ ప్రజలు మండల కేంద్రానికి వచ్చే దారులన్నీ మూసుకుపోతున్నాయి. అయినా ఈ బ్రిడ్జిల విషయంలో ఎలాంటి కదలికలు లేవంటే మీ చావు మీరు చావండి అనేనా దానర్థం?. అసలు ఇటికేపల్లి బ్రిడ్జి నిర్మాణం ఎందుకు ఆగిందో కూడా ఎవరికి తెల్వని పరిస్థితి ఇకనైనా పనులు వేగవంతం చేసి త్వరగా బ్రిడ్జి అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పోలీస్ కళా బృందం వారిసే నిర్వహించిన కనువిప్పు కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి..)

కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల గురించి, సామాజిక రుగ్మతల గురించి,సోషల్ మీడియా దాని ప్రభావం గురించి,మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మిరుదొడ్డి ఎస్ఐ సమత, మాట్లాడుతూమూఢనమ్మకాలు నమ్మవద్దని, ఎవరో దీంతో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదని గ్రామంలో ఆరోగ్యం బాగోలేక అనారోగ్యంతో చనిపోయారే తప్ప మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు నమ్మి ఒకరినొకరు మోసం చేసుకోవద్దని సూచించారు.ఎవరికైనా గ్రామంలో ఆరోగ్యం నలతగా ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి చూపించుకోవాలని డాక్టర్ యొక్క సలహాల మేరకు మందులు వాడుకోవాలని సూచించారు.మోటార్ సైకిల్ వాహనదారులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు వారిపై ఒక కన్నేసి ఉంచాలని గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సూచించారు.గ్రామంలో ఏ సమస్య అందర్నీ కలుపుకొని మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయని ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, పరిష్కారం కాని సమయంలో పోలీస్ స్టేషన్ కు రావాలని ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మనిషి కక్షలు కారుణ్యాలతో ఏ పని చేయవద్దని ప్రశాంతంగా ఉన్నప్పుడు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.సామాజిక రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న మంచి చెడుల గురించి, బాలికల మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి, ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు, గుర్తు తెలియని వారు ఫోన్ చేస్తే లేపవద్ద వారు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. మన బ్యాంకు డీటెయిల్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, వివరాలు ఎవరికీ తెలుపవద్దని సూచించారు.మూఢనమ్మకాలవలిగే కలిగే అనర్థాల గురించి కళ్లకు కట్టినట్లు ప్రత్యక్షంగా చేసి చూపించిన కళాబృందం సభ్యులు. గ్రామంలో పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని నగదు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య, బాబాయి, క్రాంతి కుమార్, దేవదాస్, బాబాయి నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు యువతి యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఆదర్శ రైతుగా శ్రీకాంత్ రెడ్డికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**తూప్రాన్: మేజర్ న్యూస్**

లయన్స్ ఇంటర్నేషనల్ 320%-%డి డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదర్శ ఉత్తమ రైతు సన్మాన మహోత్సవం లో తూప్రాన్ మండలానికి చెందిన నిజామాబాద్ జిల్లా బోధన్మండలం రుద్రూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. రైతులకే ఆదర్శంగా నిలిచిన శ్రీకాంత్ రెడ్డి జీవితం అందరికీ ప్రేరణ అని లయన్స్ సభ్యులు పేర్కొన్నారు. సాంప్రదాయ పద్ధతుల కంటే భిన్నంగా నూతన పంట విధానాలను అవలంబిస్తూ, కూరగాయలు, పందిరి పంటలు సాగు చేసి అద్భుత ఫలితాలను సాధించారని హాజరైన అధికారులు, అతిథులు వివరించారు. కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి.

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



మనోహరాబాద్ మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సమావేశం లో సాదాబైనామా, అసైన్డ్ భూములు, భూదాన్ భూములు, నిషేధిత భూములు, భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పై కార్య చరణ గురించి %ఐూా% లకు సంబంధిత సిబ్బందికి అవగాహన కల్పించారు.కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ దరఖాస్తులు విచారించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ కౌశిక రెడ్డి, ఆర్ ఐ దీక్షిత్ , సీనియర్ అసిస్టెంట్ సంపత్, జి పి ఓ లు పాల్గొన్నారు,

## వర్షాలతో కలకలాడుతున్న కుంటలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామ శివారులో గల కుంటలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కారణంగా సమృద్ధిగా నీరు చేరింది. దీంతో స్థానిక రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏషియన్ పెయింట్స్ సంస్థ ప్రతినిధులు రైతులకు వెన్నుదన్నుగా నిలిచి భూగర్భ జలాలను పెంచేందుకు కుంటలను అభివృద్ధి చేసిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయానికి సంపూర్ణ సహకారం అందించిన సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.



# అన్నపూర్ణ దేవిగా వనదుర్గమ్మ



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ప్రసిద్ధి చెందిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు బుధవారం నాడు వనదుర్గామాతను అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంటా) రూపంలో, నీలం రంగు చీర, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో ఉన్న గోకుల్ షెడ్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు కొనసాగిస్తూ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. ప్రతిరోజు నిత్యాన్నదానం కొనసాగుతుంది. ఆయా కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు శ్రీ వనదుర్గగా వన దుర్గమ్మ దర్శనం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగ నాల్గవ రోజైన గురువారం వనదుర్గామాత వన (కుష్మాండ) దేవి రూపం, ఆకుపచ్చ రంగు వస్త్రంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# పంటల వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి



### - వ్యవసాయ విస్తరణ అధికారి అఖిల్...

**మద్దూరు/మేజర్ న్యూస్....**

మండలంలోని కూటిగల్, బెక్కల్ కొండాపూర్ తోర్నాల, గ్రామాల రైతులు సాగు చేసే పంటల వివరాలు తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ అఖిల్ సూచించారు. బుధవారం మండలంలోని కూటిగల్ గ్రామంలో పంటల వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో రైతులు వేసే పంటల వివరాలు ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని లేనియెడల పంటల ఉత్పత్తి వివరాలు నమోదు కానిచో విక్రయించే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించారు..

# చెర్వాపూర్ గ్రామానికి రెండు లక్షల రూపాయల మంజూరి..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి పనులు కు15 కోట్ల రూపాయలను మంజూరు చేసినందుకు చేర్వపూర్ గ్రామానికి రెండు కోట్ల రూపాయలను నిధులు మంజూరు చేసినందుకు బుధవారం ఈరోజున చేర్వపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కి, మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ప్రదాత చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేసిన శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ ఊషయ్య గారి రాజిరెడ్డి ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గోరంట్ల రాంరెడ్డి, మున్సిపల్ జనరల్ సెక్రెటరీ మంద శ్రీనివాస్, మల్లారెడ్డి, కిషన్, పోశయ్య, బాల్ రెడ్డి, భూపతి రెడ్డి చంద్రయ్య,రంజిత్ రెడ్డి, నరసయ్య, హనుమయ్య, మల్లేశం, .స్వామి రెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతా శిబిరాలతో

# చక్కటి నడవడిక

- సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్ సేవలు ప్రశంసనీయం
- చక్కటి ప్రతిభ కనబరుస్తున్న హంస మెడికల్ కళాశాల విద్యార్థులు
- కాళోజి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి



**గజ్వేల్, మేజర్ న్యూస్ :** ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులను పాఠ్యాంశాలతో పాటు సామాజిక సేవలో ప్రోత్సహించడమే జాతీయ సేవా పథకం లక్ష్యమని కాళోజి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా క్షీరసాగర్ లోని హంస మెడికల్ కాలేజ్ లో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఊహించని విపత్తుల నిర్వహణలో ఎన్ఎస్ఎస్ సాహస కృత్యాలు ప్రశంసనీయమని కొనియాడారు. ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జాతీయ సమైక్యత శిబిరాల్లో పాల్గొనడం ద్వారా చక్కటి నడవడిక, క్రమశిక్షణకు దోహదపడుతుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ స్వచ్ఛభారత్, సర్వేజనా సుఖినోభవంతు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి యువతను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు పట్ల బాధ్యత, చక్కటి సంబంధాలను మెరుగుపరచుకోవడం, విద్యార్థులను దేశ సేవలో భాగస్వాములను చేయడం లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ దేశవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సామాజిక సేవకు అంకితం అవ్వాలని ఆకాంక్షించారు. హంస మెడికల్ కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరుస్తుండగా, వారు దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు తనను మంత్రముగ్ధుల్ని చేసినట్లు చెప్పారు. దేశ పురోభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, దీనిని దృష్టిలో పెట్టుకొని పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఇందులో భాగస్వాములను చేసినట్లు చెప్పారు. విద్యార్థుల్లో కల్మషం లేని భావన ఉంటుందని, విద్యకు ఆటంకం లేకుండా సామాజిక సేవలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హంస మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ ఆయనను ఘనంగా సత్కరించగా, ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీల శాఖల అధిపతులు డాక్టర్ మల్లేశ్వర్, డాక్టర్ రాం కుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నూరుస్ షెహర్ ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కత్తి శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రి ని తనిఖీ చేసిన మెదక్ ఎంపీ



**తూప్రాన్ : మేజర్ న్యూస్** తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ల్యాబ్, ఫార్మసీ ,శానిటేషన్ పరిశీలించారు. శానిటేషన్ నిర్వాణ సరిగా లేకపోవడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. డివిజన్ కేంద్రమైనప్పటికీ ఇప్పటికీ తూప్రాన్ లో డిగ్రీ కాలేజ్ లేకపోవడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమని డిగ్రీ కాలేజీ కావాలని అని కొంతమంది యువకులు రఘునందన్ రావుకు విన్నవించారు. బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్ను అభివృద్ధి చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. తూప్రాన్ పిహెచ్సి ని మనోహరాబాద్ చేయడం జరిగిందని, కొన్ని వ్యాక్సిన్ లో అక్కడి నుంచి తెచ్చి ఇక్కడ వేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ ప్రత్యేకంగా పిహెచ్సి మంజూరు అయినప్పటికీ, పుట్టకోటలో భవనం కాళీ ఉన్నప్పటికీ ఏర్పాటు చేయడానికి అధికారులు కాలయాపన చేస్తున్నారని ఎంపీకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ అమర్ సింగ్, వైద్య సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది బాలకృష్ణ, వినోద్, విష్ణు, బిజెపి నాయకులు రాష్ట్ర సర్పంచుల పురం అధ్యక్షుడు నత్తి మల్లేష్, తూప్రాన్ పట్టణ బిజెపి అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్, దుర్గరాజు యాదవ్, మహేష్ గౌడ్,



## అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసం..



నిజాంపేట మండల పరిధిలో నార్లపూర్, కల్వకుంట,గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పోషణ మాసం సందర్భంగా పిల్లల తల్లులకు పోషకాహారాలపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం సామూహిక శ్రీమంతం, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విజయ ఫర్జానా, అరుణ, శిరీష, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురి కుటుంబాలను పరామర్శించిన కంతారెడ్డి తిరుపతి రెడ్డి,

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన విలేకరి కట్టప్రభాకర్ తమ్ముడు కట్ట శ్రీనివాస్(55) ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది. అలాగే నిజాంపేటకు చెందిన బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్ అజీజ్, తండ్రి మహమ్మద్ షాబుద్దీన్ (90) ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఇరువురు కుటుంబాలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంతారెడ్డి తిరుపతిరెడ్డి, పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్అందె కొండల్ రెడ్డి,బాపు రెడ్డి,మాజీ ఎంపిటిసి శ్యామ్ రెడ్డి,మాణిక్ రెడ్డి,మాజీ సర్పంచ్ సంగు స్వామి, మావురంరాజు,రెడ్డి శెట్టి రవీందర్,రాములు గౌడ్, నారాగౌడ్, కనకరాజు,నాగరాజు,తాడం మల్లేశం,సుర మల్లేశం, నాయకులు తదితరులు ఉన్నారు.

## దుర్గామాత స్వాములకు బిక్ష ఏర్పాటు..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలో దుర్గామాత దీక్ష తీసుకున్న స్వాములకు బుధవారం గ్రామానికి చెందిన జిపి.స్వామి,స్వగృహంలో అన్నదాన బీక్షను స్వాములకు అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు చల్మెటి నాగరాజు, ఉపాధ్యక్షులు తుమ్మలి రమేష్, కోశాధికారి బజార్ చిన్న తిరుమల్ గౌడ్, లచ్చపేట రాములు గౌడ్, సదాశివలింగం, నాయిని వెంకటేశం,సిద్ధరాంరెడ్డి, రంజిత్ గౌడ్, నాయిని లక్ష్మణ్, నవీన్,శివ ,కర్ణాకర్,వినయ్ గౌడ్,మహేష్,ప్రశాంత్, బూరుపల్లి శివకుమార్,చంద్రకాంత్ గౌడ్, దుర్గామాత స్వాములు తదితరులు పాల్గొన్నారు.



### సమాచారం ఇవ్వడం లో నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల పై రాష్ట్ర సమాచార కమిషన్ కు

# అప్పీలు చేసిన సామాజిక కార్యకర్త



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ఎం శ్రీధర్ సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం లో తేది 22-5-2025 న భూముల క్రమబద్ధికరణ మరియుప్రభుత్వ భూములను ఆక్రమించి ఇండ్లు నిర్మిస్తున్న వారికీ జారీ చేసిన నోటిస్ కాపీలు వాటికీ సంబందించిన చర్య గురించి సమాచారం, మరియు పోతిరెడ్డి పల్లి, కొతలాపూర్ గ్రామాల్లోని లావని భూములను పట్టా భూములుగా మార్చుడానికి గిర్ద వార్, నివేదిక లు తహసీల్దార్ నివేదిక లు ఎన్ ఓ సి, ప్రొసీడింగ్ కాపీల సమాచారం కోరగా గడవు ముగిసిన సమాచారం ఇవ్వని తహసీల్దార్ కార్యాలయం ప్రజా సమాచార అధికారి పై రెవిన్యూ డివిజనల్ అధికారికి మొదటి అప్పీలు చేయగా మొదటి అప్పీలు కూడా స్పందించని తహసీల్దార్ సంగారెడ్డి ఆర్ డి ఓ కార్యాలయం పి ఐ ఓ మరియు అప్పీలు అధికారుల పై పోస్ట్ ద్వారా రాష్ట్ర సమాచార కమిషన్ కు రెండవ అప్పీలు చేసినట్లు సామాజిక కార్యకర్త ఎం శ్రీధర్ సూర్యతో తెలిపారు ఈ సందర్బంగా సంగారెడ్డి మండలం లో సంగారెడ్డి పట్టణం లో విలువైన ప్రభుత్వ భూములను తప్పుడు పత్రాలతో విలువైన ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్న వాటి పై వచ్చే ఫిర్యాదు లు విచారణ ల నివేదిక ల సమాచారం రెవిన్యూ మున్సిపల్ కార్యాలయం లో అందుబాటులో ఉంచడం లేదని సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి అక్టోబర్ 2025 నాటికీ ఇరవై సంవత్సరాలు పూర్తి అవుతున్న జిల్లా లో అనేక కార్యాలయల్లో పూర్తి స్థాయిలో సమాచార హక్కు చట్టం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా లో సమాచార హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పై శాఖ పరమైన చర్య లు తీసుకోని దరఖాస్తు దారులకు సకాలంలో పూర్తి సమాచారం ఇచ్చేలా సంబందించిన అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# సాగు వివరాల నమోదు తప్పనిసరి

## - సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

జగదేవపూర్ మండలం లోని ప్రతి రైతు సాగుచేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సిద్ధిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి అన్నారు. జగదేవ పూర్ మండలంలోని తీగుల్ గ్రామంలో పత్తి, వరి పంటలను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పంటల సాగు వివరాలు నమోదు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్రాప్ సర్వేలో నిమగ్నమయ్యారని చెప్పారు. సర్వే ముగియగానే ఏ ఈ ఓ లు సంబంధిత జాబితాను గ్రామ పంచాయతీల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలుంటే రైతులు తెలియజేయాలని సూచించారు. క్రాప్ బుకింగ్ చేయని రైతులకు కొనుగోలు ప్రయోజనాలు వర్తించవని అన్నారు. మొక్కజొన్న, పప్పు ధాన్యాలు లాంటి కోతలు పూర్తయిన పంటలు కూడా రైతులు పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఏఈఓ సాయి ప్రసన్న ,వై రాంరెడ్డి , బట్టు దయానందరెడ్డి,మరియు రైతులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట :**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన బెజ్జనమైన బిక్షపతి అకాల మరణం చెందడంతో అయన తండ్రి నర్సయ్య, భార్య రేణుక లను పరామర్శించి అండగా ఉంటామని మనోధైర్యం అందించారు.. అలాగే తొగుట లో మాజీ ఎంపీటీసీ బ్రాహ్మన్ల యాదగిరి అకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేసి ఆయన భౌతిక కాయనికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, పిట్ల వెంకటయ్య, బెజ్జనమైన బెజ్జనమైన శ్రీనివాస్, ఈదుగాళ్ళ పర్శరాములు, పిట్ల వెంకటేష్, పులిగారి లక్ష్మణ్, రమేష్, నరేష్, గణేష్, యాదగిరి, శంకర్, స్వామి, నాగరాజు తదితరులు ఉన్నారు..

# సంగారెడ్డి పట్టణంలో మంచి నీటి సమస్య తీర్చడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలి

## : సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్, అధికారులతో వాటర్ , సానిటేషన్, సెక్రికేషన్ సిగ్రికేషన్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమీక్షించారు. సంగారెడ్డి పట్టణ ప్రజలకు మంచి నీటి సరఫరా లో అధికారులు నిర్లక్ష్యం చెయ్యొదని ఎమ్మెల్యే సూచించారు.వాటర్ ప్రాబ్లమ్ మీద గ్రిడ్ వాళ్లతో టాక్స్ 25 శాతం మాత్రమే కలెక్ట్ అయిందని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేస్తూ మార్చు లోపల ఆస్తిపన్ను వసూలు చేయాల్సిందిగా సూచించారు.నీటి పన్ను బకాయిలు కోట్ల రూపాయలలో పేరుకుపోవడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ బకాయిలన్నీ కూడా త్వరగా వసులు చేయాలని అధికారులకు సూచించారు సంగారెడ్డి పట్టణానికి త్రాగు నీరు 10 mld అవసరం పడతాది కనీసం 7 mld ki తగ్గకుండా సరఫరా చేయాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది. ప్రతిరోజు ఎస్ఆర్ డి టౌన్ కి 7 mld మంచినీటి సరఫరా అవసరం ఉండగా ప్రస్తుతం 4 నుండి 5 %మీాణ% మాత్రమే సరఫరా కావడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ... మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

# అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ తహశీల్దార్ నాగేష్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని శ్రీ ముమ్మదేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం నాడు గాయత్రి దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు.. ఆలయ అర్చకులు సందీప్ జోషి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యాన్ని సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న స్థానిక డిప్యూటీ తహసీల్దార్ నాగేష్ ఆర్ఐ శ్రీకాంత్ లను ఆలయ కమిటీ వారు అర్చకులు సాదరంగా ఆహ్వానించారు. అర్చకులు సన్మానించి అక్షింతలు వేసి ఆశీర్వచనం చేశారు. ఆలయం లో భజన కీర్తనలు నిర్వహణ కొనసాగుతుంది. విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు.

# మంజీర పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు పాటించాలి:

**కొల్చారం మేజర్ న్యూస్.........**



కొల్చారం మండల గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల , ప్రాజెక్టుకులోకి 70 వేల క్యూసెక్కులు వరద నీరు వస్తున్నది. కావున, బుధవారం ప్రాజెక్టు గేట్ల ద్వారా వరద నీటి విడుదల 70 వేల క్యూసెక్కులకు పెంచడం జరుగుతుంది.ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలరు. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశువులు, గొర్ల కాపరులు మరియు చేపల వేటకు పోయే వారు నది లోనికి వెళ్లరాదని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొహీనుద్దీన్ ఒక ప్రకటన లో తెలియజేశారు.

# రిజర్వేషన్ల ఊహాగానాలతో మారుతున్న రాజకీయ సమీకరణాలు

**స్థానిక సంస్థల ఎన్నికలపై ఆసక్తి పెరుగుతున్నా..**

**సెప్టెంబర్ 30 లోపు స్పష్టత**

**రిజర్వేషన్లే చర్చనీయాంశం**

**కొండాపూర్ మేజర్ న్యూస్**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై రిజర్వేషన్ల ఊహాగానాలు వేడెక్కుతున్నాయి. సోషల్ మీడియాలో ఏ గ్రామానికి ఏ రిజర్వేషన్ ఖరారయ్యిందని అనధికారిక జాబితాలు వైరల్ అవుతున్నాయి. దీంతో గ్రామాల్లో, మండలాల్లో రాజకీయ లెక్కలు వేసే ప్రయత్నాలు వేగం పుంజుకున్నాయి.







**హైకోర్టు గడువు ప్రభుత్వంపై ఒత్తిడి**

సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ప్రభుత్వం మీద స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీనికి అనుగుణంగా ప్రభుత్వం 30లోపు రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయవచ్చని విశ్లేషకుల అభిప్రాయం.

**బీసీలకు 42% రిజర్వేషన్ కొత్త సమీకరణాలకు రంగం సిద్ధం**

ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జీవో జారీ చేసి ఎన్నికలకు వెళ్లాలని యోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనితో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ స్థానిక నాయకులు తమ తమ లెక్కలు సవరించుకుంటున్నారు.

**మండల స్థాయిలో మారుతున్న లెక్కలు**

కొండాపూర్ మండల పరిధిలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై రిజర్వేషన్ల ఊహాగానాలతోనే రాజకీయ చర్చలు జరుగుతున్నాయి. ఏ గ్రామంలో ఏ వర్గానికి అవకాశం వస్తుందోనన్న దానిపై బలమైన లెక్కలు వేసుకుంటున్నారు.

**టికెట్ల కసరత్తు మారే పార్టీ లెక్కలు**

ప్రతి పార్టీ నాయకులు టికెట్ ఆశలు పెట్టుకొని కసరత్తు చేస్తున్నారు. ఒకవేళ టికెట్ రాకపోతే పక్క పార్టీలో చేరాలని చాలామంది ముందే నిర్ణయించుకున్నట్టు సమాచారం. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య పోటీ మరింత హెూరాహెూరీగా మారే అవకాశముందిప్రభుత్వం అధికారికంగా రిజర్వేషన్ ప్రకటించే వరకు, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే వరకు అన్ని ఊహాగానాలే. అయినప్పటికీ, రిజర్వేషన్ల చుట్టూ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదర్శ రైతుకు సన్మానం

**అందోల్ మేజర్ న్యూస్:**



జోగిపేట లయన్స్ క్లబ్ నుంచి ఎంపికైన అందోలు మండలం దానం పల్లికి చెందిన ఆదర్శ రైతు దేవ భక్తుని నాగభూషణంను సత్కరించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆదర్శ రైతు మహెూత్సవాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బోధన్ లోని కమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఎల్ సి ఓ ఐ చైర్మన్ డాక్టర్ జి. బాబురావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ అమరనాథ్ రావు, ప్రోగ్రాం చైర్మెన్ శివన్నారాయణ లు ఆదర్శ రైతులను శాలువా, మెమోంటో, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఏరియా కోఆర్డినేటర్ ఆకుల రాంబాబు, క్లబ్బు అధ్యక్ష ప్రధాన కార్యదర్శు బి. రవి శేఖర్ రెడ్డి, జి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల మారిన ప్రభుత్వ పూర్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని పూర్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రౌండ్ మొత్తం చెరువులా మారింది. భారీగా చేరిన వరద నీరు బయటకు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో గ్రౌండ్ నలుమూలల వరద నీరు విస్తరించింది. ఓవైపు దేవీ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని గ్రౌండ్ లోనే ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ప్రజలకు వరద నీరు ఇబ్బందికరంగా మారింది. మున్సిపల్ అధికారులు వరద నీరు తొలగింపు చర్యలను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## తడి,పొడి చెత్త పై కమిషనర్ అవగాహన

**జిన్నారం మేజర్ న్యూస్:**




బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. బుధవారం 22వ వార్డులో కమిషనర్ బి.కిషన్ పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమాలపై స్థానికులతో మాట్లాడారు. ఇంటికి వచ్చే చెత్త సేకరణ ఆటో సిబ్బందికి తడి, పొడి చెత్త వేరువేరుగా అందించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయవద్దని అవగాహన కల్పించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, పారిశుద్ధ్య కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఈ ఆకు కూర విలువ తెలిస్తే తినేస్తారు..!



శీతాకాలంలో ఎన్నో రకాల ఆకుకూరలు లభిస్తాయి. ఇవి రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ సీజన్‌లో పోషక లక్షణాలతో నిండిన అనేక రకాల ఆకుకూరలను మీరు ఖచ్చితంగా మీ ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో ఒకటి బతువా ఆకుకూర. శీతాకాలంలో వచ్చే వ్యాధులను నివారించడానికి ఈ ఆకు కూరను మీ ఆహారంలో తప్పక ఉపయోగించాలని చెబుతున్నారు. మీరు దీనితో పప్పు, పరాఠా, కూర చేసుకోవచ్చు. అంతేకాదు.. బతువా సూప్ కూడా తయారు చేస్తారు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యంతో నిండి ఉంటుంది. కాబట్టి, బతువా లెక్కలేనన్ని ప్రయోజనాలేంటో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఇక్కడ చూద్దాం..మలబద్ధకం నుండి ఉపశమనం: జీర్ణ సమస్యలు ఉన్నవారికి బతువా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, నీరు అధికంగా ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, మీ ఆహారంలో బతువా ఆకుకూరలను చేర్చుకోండి. ఇది మీ కడుపును శుభ్రపరచడంలో సహాయపడుతుంది.మలబద్ధకం నుండి ఉపశమనం: జీర్ణ సమస్యలు ఉన్నవారికి బతువా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, నీరు అధికంగా ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, మీ ఆహారంలో బతువా ఆకుకూరలను చేర్చుకోండి. ఇది మీ కడుపును శుభ్రపరచడంలో సహాయపడుతుంది.బరువు తగ్గడానికి: బతువా ఆకుకూరలు బరువు తగ్గడానికి ఒక అద్భుతమైన ఎంపిక. వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. వీటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీరు ఎక్కువసేపు కడుపు నిండినట్లు ఉండటానికి సహాయపడుతుంది. అతిగా తినకుండా నిరోధిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది తక్కువ కేలరీల ఆహారం కూడా. మీరు దీన్ని మీ బరువు తగ్గించే ఆహారంలో అనేక విధాలుగా చేర్చుకోవచ్చు.మధుమేహ రోగులకు ప్రయోజనకరం: బతువా ఆకుకూరలు డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటాయి. వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణ స్థాయిలో ఉంటాయి. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే, బతువా ఆకుకూరలు తప్పకుండా తినండి.జుట్టుకు ప్రయోజనకరం: బతువాలో ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఇతర విటమిన్లు, ఖనిజాలు కూడా పుష్కలంగా ఉంటాయి. మీరు జుట్టు రాలడంతో బాధపడుతుంటే, మీ ఆహారంలో బతువాను చేర్చుకోండి ఎందుకంటే ఇది మీ జుట్టు మూలాలను బలోపేతం చేస్తుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది: బతువాను రోగనిరోధక శక్తిని పెంచేదిగా పిలుస్తారు . ఇందులో అమైనో ఆమ్లాలు, ఫైబర్ మరియు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడే అనేక పోషకాలు ఉంటాయి. ఇది శీతాకాలపు అనేక అనారోగ్యాల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది.

# బంగారం ధరలు ఇంకా పెరుగుతాయా?

ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2025 సెప్టెంబర్ లో ఆల్ టైం హయ్యెస్ట్ గా రికార్డు సృష్టించాయి. బంగారంతోపాటు వెండి ధరలు కూడా పెరుగుతూనే ఉన్నాయి. అయితే ఈ ట్రెండ్ ఇలాగే కంటిన్యూ అవుతుందా? ఫ్యూచర్ లో ధరలు ఇంకా పెరగబోతున్నాయా? ఎక్స్ పర్ట్స్ ఏమంటున్నారు? ఒక్క 2025 ఏడాదిల లోనే బంగారం ధర 50 శాతం, వెండి ధర 55 శాతం చొప్పున పెరిగింది. ఎప్పుడూ లేని విధంగా ఆల్ టైం హయ్యెస్ట్ ప్రైస్ కు చేరుకుంది. ప్రస్తుతం పది గ్రాముల బంగారం ధర రూ. 1,17,570 గా ఉంది. అయితే రాబోయే రెండేళ్లలో ఈ రేట్లు రూ.2 లక్షల మార్క్ ను దాటతాయని వార్తలొస్తున్నాయి. మరి ఇందులో నిజమెంత? ఇప్పుడు తెలుసుకుందాం. రూ. 2 లక్షలు డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ బలహీనపడడంతో బంగారంలో పెట్టుబడుల డిమాండ్ పెరిగినట్టు తద్వారా మనదేశంలో గోల్డ్ రేట్లు పెరిగినట్టు ట్రేడర్లు చెప్తున్నారు. అయితే ప్రస్తుతం అంతర్జాతీయంగా ముఖ్యంగా అమెరికా, ఇంగ్లండ్ వంటి దేశాల్లో ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పుల కారణంగా బంగారంపై పెట్టుబడులు ఇంకా ఎక్కువ అవుతాయని.. ఫలితంగా గోల్డ్ రేట్లు పెరగడమే గానీ తగ్గడం ఉండదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గడిచిన ఐదేళ్లలో (2020 - 2025) బంగారం ధర రెట్టింపు అయింది. పైగా ఈ మధ్యలో గోల్డ్ డిమాండ్ తగ్గే సూచనలు కనిపించట్లేదు. కాబట్టి రాబోయే మూడు నాలుగేళ్లలో బంగారం ధర రూ. 2 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.

దాదాపు ఖాయమే..

గోల్డ్ రేట్లు వచ్చే ఏడాదిలో 15 నుంచి20 శాతం మేర పెరగొచ్చని చాలామంది ట్రేడ్ ఎక్స్ పర్ట్స్ అంచనా వేస్తున్నారు. రాబోయే ఏళ్లలో వరల్డ్ ఎకానమీలో కూడా పెద్దగా మార్పులు ఉండే అవకాశం లేదని, ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే తప్పకుండా రూ. 2 లక్షల మార్క్ ను అందుకుంటుందని అంటున్నారు. దీన్ని బట్టి చూస్తే ఎక్స్ పర్ట్స్ వేస్తున్న అంచనాలు అన్నీ నిజం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయ. గోల్డ్ కొనాలనుకునేవాళ్లు లేదా గోల్డ్ లో ఇన్వెస్ట్ చేయాలనుకునేవాళ్లు ధర తగ్గుతుందేమో అని వెయిట్ చేయకుండా ఇంకా పెరుగుతుందని గుర్తించి.. తగిన నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

# ఇవి తింటేచే చాలు హార్ట్ సేఫ్..

కొన్ని పండ్లు ఆరోగ్యకరమైన గుండెను కాపాడుకోవడానికి సహాయపడతాయని మీకు తెలుసా..? ఈ పండ్లలోని పోషకాలు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, ధమనులు గట్టిపడకుండా నిరోధించడంలో సహాయపడతాయి. అందువల్ల వీటిని తినడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. ఈ పండ్ల గురించి ఈ స్టోరీలో మరిన్ని విషయాలు తెలుసుకుందాం..

ఈ ఆధునిక యుగంలో మారుతున్న జీవనశైలి కారణంగా గుండె జబ్బులు గణనీయంగా పెరిగిపోయాయి. గుండెకు సంబంధించిన సమస్యలు చిన్న వయసులోనే వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం



మన ఆహారపు అలవాట్లు, శరీరానికి సరైన శ్రమ లేకపోవడం. అందుకే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పండ్లు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. కొన్ని పండ్లను రోజూ తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. గుండె ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ముఖ్యమైన పండ్లు గురించి నిపుణులు ఏం చెబుతున్నారో చూద్దాం. బెర్రీలు బెర్రీలు యాంటీఆక్సిడెంట్లకు నిలయం. వీటిలో ఉండే ఆంథోసైనిన్స్ శరీరంలో మంటను తగ్గించి, చెడు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను అడ్డుకుంటాయి. ఈ చర్య వల్ల ధమనుల్లో ఫలకం ఏర్పడటం తగ్గుతుంది. ఫలితంగా గుండెపోటు, స్ట్రోక్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బెర్రీలలో ఫైబర్, విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. అరటిపండు అరటిపండ్లు పొటాషియంకు అద్భుతమైన వనరు. ఇవి శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేసి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటు గుండె జబ్బులకు ప్రధాన కారణం. అరటిపండ్లలోని ఫైబర్, మెగ్నీషియం కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. దానిమ్మ దానిమ్మలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ధమనుల గోడలు గట్టిపడకుండా నివారిస్తాయి. రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. దానిమ్మ రసాన్ని తరచూ తాగడం వల్ల ధమనుల్లో ఫలకం ఏర్పడటం తగ్గి రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. కివిలో విటమిన్ సి, విటమిన్ కె, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. కివి శరీరంలో మంటను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. దీనిలోని ఫైబర్ కొలెస్ట్రాల్ శోషణను తగ్గించి గుండెను రక్షిస్తుంది.అవకాడో అవకాడోలు ఆరోగ్యకరమైన కొవ్వులకు గొప్ప వనరు. వీటిలో ఉండే మోనోశాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. అవకాడోలలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. దీనిలో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు గుండెకు చాలా మేలు చేస్తాయి.ఈ పండ్లను రోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చు. అయితే ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.

## దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి కోసం

# 15కోట్ల నిధుల మంజూరు..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 15 కోట్ల నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కి కృతజ్ఞతలు తెలిపిన దుబ్బాక మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులుగత పది సంవత్సరాల కాలంలో దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి ఈ ప్రాంతానికి వచ్చిన నిధులను పక్క నియోజకవర్గానికి తరలించుకుపోయి ఈ ప్రాంతాన్ని దుర్భరంగా మార్చిన ఘనత గత ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పది సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి జరుగుతుందని నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతులకు సబ్సిడీపై పరికరాలు మహిళా గ్రూపులకు చేయూత ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగుతుందాన్నారు. పచ్చకామెర్లు వచ్చిన వానికి లోకమంతా పచ్చగా కనిపించినట్టు ఎన్ని రోజులు ఈ దుబ్బాక నియోజకవర్గం దోపిడికి గురిచేసిన సిద్దిపేట నియోజకవర్గ శాసనసభ్యులు హరీష్ రావు ఈ ప్రాంతం గురించి మాట్లాడడం సిగ్గుచేటు విషయం దయచేసి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక పట్టణ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, రేకులకుంట మల్లన్న డైరెక్టర్లు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ ,బీసీ సెల్, వార్డు అధ్యక్షులు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

TNGO మహిళా నాయకులు, మహిళా ఉద్యోగుల తో కలిసి బతుకమ్మ ఆడిన నిర్మలా జగ్గారెడ్డి .. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల కు ప్రతీక బతుకమ్మ పండుగ , అందరూ సుఖ సంతోషాలతో బాగుండాలని కోరుకుని గౌరమ్మ ను పూజించే పండుగ బతుకమ్మ అని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు ఈ కార్యక్రమం లో TNGO రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్,TNGO మహిళా నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు



## క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తో భేటీ

# విజయ్ కుమార్ బృందం

- కాంగ్రెస్ పార్టీని గజ్వేల్ లో బతికించండి
- మల్లు రవికి విన్నవించిన సీనియర్ నాకాకులు
- గాంధీభవన్‌కు పెద్ద ఎత్తున తరలి వచ్చిన సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు
- విజయ్ కుమార్ విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చిన మల్లు రవి



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

గాంధీ భవన్ లో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి ని కల్సిన విజయ్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ సీనియర్ నాయకులు. గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ ని కాపడాలని విన్నవించారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పై వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. బుధవారం గాంధీభవన్ కు విజయ్ కుమార్ వస్తున్నాడని తెలువడంతో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయ్ కుమార్ కు మద్దతుగా ప్లేకార్డ్ లు ప్రదర్శిస్తూ నినాదాలు చేసారు. విజయ్ కుమార్ కు న్యాయం చెస్తామని మల్లు రవి హామీ ఇవ్వడంతో శాంతించిన ఎస్సీ సెల్ నాయకులు. ఈ కార్యక్రమలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, గజ్వేల్ మాజీ ఎంపీపీ నాయిని యాదగిరి, ములుగు మండల్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యాధ్యక్షులు నరహరి, పుట్ల యేసు, శెంకర్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ రవీందర్, కొండపాక మండల్ షోషల్ మీడియా కో ఆర్డినేటర్ నాగరాజు, అ%శీ%కిరెడ్డి పల్లి ఉపసర్పంచ్ నర్సింగారావు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి భాను చందు, యూత్ కాంగ్రెస్ మండల్ ఉపాధ్యక్షులు కుంచెం రవి, కిషన్, కనకవ్వ, అనిత, సునీత, మమత, రేణుక తదితరులు పాల్గొన్నారు.